జనరల్ స్టడీస్ - సైన్స్ అండ్ టెక్నాలజీ

1. కోపర్నికస్ అబ్జర్వేషన్ కార్యక్రమం కిందివాటిలో దేనితో సంబంధం కలిగి ఉంది?
   ఎ) యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ESA)
   బి) కొరియన్ ఏరోస్పేస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (KASI)
   సి) చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (CNSA)
   డి) ఇజ్రాయెల్ స్పేస్ ఏజెన్సీ (ISA)
2. సెంటినెల్-2B కృత్రిమ ఉపగ్రహాన్ని ఇటీవల విజయవంతంగా ప్రయోగించిన అంతరిక్ష సంస్థ ఏది?
   ఎ) ISRO బి) NASA
   సి) ESA డి) ISA
3. మన దేశంలో జన్యు పరివర్తన చెందిన కింది ఏ పంటను మాత్రమే పండించడానికి అనుమతులు ఉన్నాయి?
   ఎ) వరి బి) పత్తి
   సి) గోధుమ డి) వంకాయలు
4. మన దేశంలో ఇటీవల పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారు మొదటగా సృష్టించినట్లు ప్రకటించిన జన్యు పరివర్తన పత్తి రకం ఏది? (Genetically modified variety)
   ఎ) PAU Bt 1 బి) UAP tB 10
   సి) PAU Bt 12 డి) UPA Bt 21
5. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాటన్ రిసెర్చ్ (CICR) అనే సంస్థ ఎక్కడ ఉంది?
   ఎ) ఉదంపూర్ బి) హైదరాబాద్

6. ప్రతిదీప్తిని ప్రదర్శించే కప్పను శాస్త్రవేత్తలు ఇటీవల కనుగొన్నారు. పోక్ డాట్ ట్రీ ఫ్రాగ్ (Hypsiboas Punctatus) గా పిలిచే ఈ రకం ప్రతిదీప్తిని ప్రదర్శించే మొదటి కప్పగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే ఈ విషయాన్ని ఏ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు?
   ఎ) రష్యా బి) చైనా
   సి) అర్జెంటీనా డి) జపాన్
   సి) కటక్ డి) నాగ్‌పుర్
7. మెదడు అభివృద్ధి లోపంవల్ల కలిగే 'ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్' (ASD) ను చిన్నపిల్లల్లో కచ్చితంగా నిర్ధారించడానికి మొదటిసారిగా ఏ దేశ శాస్త్రవేత్తలు రక్తపరీక్షను అభివృద్ధి చేశారు?
   ఎ) జపాన్ బి) యునైటెడ్ కింగ్‌డమ్
   సి) జర్మనీ డి) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
8. పురాతనమైన, సుమారు 1.6 బిలియన్ సంవత్సరాల క్రితం నాటి మొక్క లాంటి జీవరూప ఎరుపు వర్ణ శైవలాన్ని మన దేశ శాస్త్రవేత్తలు ఇటీవల ఆవిష్కరించారు. ఇది ప్రపంచంలోనే అతి పురాతనమైన శైవల శిలాజంగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే దీన్ని మన దేశంలోని ఏ ప్రాంతంలో కనుగొన్నారు?
   ఎ) భారత్, పాక్ సరిహద్దు హిమాలయాల్లో
   బి) ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌ల మధ్యనున్న చిత్రకూట ప్రాంతం
   సి) దక్కన్ పీఠభూమి ప్రాంతం
   డి) కన్యాకుమారి సముద్ర తీర ప్రాంతంలో
9. సూక్ష్మజీవులపై పోరాటంలో భాగంగా వ్యాధికారక సూక్ష్మజీవులుగా ఉన్న 'సూపర్ బగ్స్'ను ఎదుర్కోడానికి ఇంగ్లండ్ శాస్త్రవేత్తలు కింది ఏ ప్రక్రియను ఉపయోగించి విజయం సాధించారు?
   ఎ) ప్లాస్మా ఫెరెసిస్ బి) ప్లాస్మాలిసిస్
   సి) ప్లాస్మాడయాలిసిస్ డి) ప్లాస్మా ఫెగ్మా
10. సైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (CAS) శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం కింది ఏ శిలీంధ్రం ప్లాస్టిక్‌ను విచ్ఛిన్నం చేసే ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తున్నట్లుగా గుర్తించారు?
   ఎ) ఆస్పర్జిల్లస్ నైజర్

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

సంజయ్ గుబ్బి

పూర్ణిమా బర్మన్

వన్యప్రాణి సంరక్షణ నిమిత్తం బహూకరించే విట్‌లీ అవార్డును ఇటీవల సంజయ్ గుబ్బి, పూర్ణిమా బర్మన్ పొందారు. దీనికే గ్రీన్ ఆస్కార్ అని కూడా పేరు.

ప్రతిభ గ్రూప్స్ ప్రత్యేకం

'బ్రావో' రోబోను తయారుచేసిన సంస్థ..?

రచయిత
కొర్లాం సాయి వెంకటేష్
విషయ నిపుణులు

   బి) పెనిసిల్లియం క్రైసోజెనమ్
   సి) పెనిసిల్లియం నోటేటమ్
   డి) ఆస్పర్జిల్లస్ టుబిన్‌జెన్సిస్
11. బోస్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ శాస్త్రవేత్తలు కేన్సర్ వ్యాధి వ్యాక్సినేషన్‌లను మరింత ప్రభావితం చేసే ప్రోటీన్‌ను ఒకదాన్ని ఆవిష్కరించారు. దాని పేరు ఏమిటి?
   ఎ) Por A బి) Por B
   సి) Por C డి) Por D
12. 'BRABO'గా పిలిచే పారిశ్రామిక రంగంలో ఉపయోగించే బ్రావో రోబోను ఏ సంస్థ తయారు చేసింది?
   ఎ) ASIMOV రోబోటిక్స్ ప్రై. లి.
   బి) 'రోబోట్స్ ఎవైవ్' కంపెనీ
   సి) TAL మాన్యుఫాక్చరింగ్ సొల్యూషన్స్
   డి) శస్త్ర రోబోటిక్స్
13. గేమ్ చేంజర్ అనేది....
   ఎ) NASA వారు కొత్తగా అభివృద్ధిపరిచిన ఒక కృత్రిమ ఉపగ్రహం.
   బి) ISRO వారు కొత్తగా ప్రయోగించిన ఒక కృత్రిమ ఉపగ్రహం.
   సి) NASA ఇటీవల ప్రయోగించిన అత్యధిక పేలోడ్ సామర్థ్యం ఉన్న రాకెట్.
   డి) ISRO ఇటీవల ప్రయోగించిన రాకెట్ (వాహక నౌక).
14. చైనా ఇటీవల అంతరిక్షంలోనికి విజయవంతంగా ప్రయోగించిన మొదటి రవాణా అంతరిక్ష నౌక (Cargo Space Craft) ఏది?
   ఎ) టియన్ గాంగ్-1 బి) టియన్‌గాంగ్-2
   సి) టియన్‌జౌ-1 డి) టియన్‌జౌ-2
15. గ్రాట్‌జల్‌సెల్ అనే సన్నటి ఫిల్మ్ లాంటి సౌరకణాలను తయారు చేయడానికి కిందివాటిలో ఏది ఉపయోగపడుతుంది?
   ఎ) TiO_2 బి) SnO_2
   సి) UO_8 డి) $TiCl_4$
16. శాస్త్ర సాంకేతిక రంగాలపై సరైన అవగాహన యువతలో కలిగించడం కోసం మొదలైన 16 బోగీలున్న రైలు 'సైన్స్ ఎక్స్‌ప్రెస్' ను మొదట ఎప్పుడు ప్రారంభించారు?
   ఎ) 28 అక్టోబరు 2007
   బి) 30 అక్టోబరు 2007
   సి) 28 నవంబరు 2007
   డి) 30 నవంబరు 2009
17. ప్రస్తుతం నడుస్తున్న సైన్స్ ఎక్స్‌ప్రెస్ తొమ్మిదో దశలో సుమారు 68 స్టేషన్లలో ఆగుతూ శాస్త్ర సాంకేతికతలపై అవగాహన కల్పిస్తూ సుమారు 19000 కి.మీ. ప్రయాణ లక్ష్యంతో ముందుకు సాగుతోంది. అయితే, దీనికి నిర్దేశించిన ప్రత్యేకమైన పేరు ఏమిటి?
   ఎ) SEBS (Science Express Biodiversity Special)
   బి) SEES (Science Express Ecosystem Special)
   సి) SECC (Science Express Climate Change)
   డి) SE CAS-II (Science Express Climate Action Special-II)
18. లూనార్ పేలస్ లేదా యూగాంగ్-1 ఏ దేశానికి చెందిన ప్రయోగశాల?
   ఎ) రష్యా బి) జపాన్
   సి) చైనా డి) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
19. ప్రాక్సిమా సెంచురీ నక్షత్రానికి గ్రహంగా ఉన్న కింది ఏ గ్రహం నీటిని కలిగి, జీవానికి అనుకూలంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు?
   ఎ) ప్రాక్సిమా A బి) ప్రాక్సిమా B
   సి) ప్రాక్సిమా C డి) ప్రాక్సిమా D
20. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దిల్లీ శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన నానోఫిల్టర్స్ అంటే.....
   ఎ) అతి తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేసిన నీటి నుంచి 95% ధూళిని, కాలుష్య కారకాలను వడపోయగల అత్యాధునిక ఫిల్టర్లు
   బి) నీటిని శుద్ధి చేయడానికి ఉపయోగపడే వాటర్ ఫిల్టర్‌లు
   సి) అంతరిక్షంలోని కాస్మిక్ ధూళిని సంగ్రహించి, పరిశోధించడానికి ఉపకరించే సాధనాలు
   డి) పరిశ్రమల నుంచి బయటకు విడుదలయ్యే ద్రవ వ్యర్థాల నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించే సాధనాలు
21. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గౌరవార్థం నాసా ఒక కొత్త బాక్టీరియా జాతికి ఆయన పేరును పెట్టింది. అది ఏది?
   ఎ) సొలిబాసిల్లస్ కలామై
   బి) కొరైనో బాక్టీరియం కలామై
   సి) కలామై అబ్దులెన్సిస్
   డి) బాసిల్లస్ కలామై

22. 2024 కల్లా తయారయ్యేలా ప్రణాళికలు రూపొందించిన ప్రపంచంలోనే అతిపెద్ద టెలిస్కోప్‌గా చరిత్రకెక్కగల ELT (Extremely Large Telescope) నిర్మాణం ఇటీవల ఏ దేశంలో ప్రారంభమైంది?
   ఎ) రష్యా బి) చైనా
   సి) అమెరికా డి) చిలీ
23. నాలుగు టన్నుల బరువును మోయగలిగేలా ఇస్రో తయారు చేసిన అత్యంత బరువైన రాకెట్ ప్రయోగం ఇటీవల విజయవంతమైంది. ఆ రాకెట్ పేరేమిటి?
   ఎ) GSLV-MK I బి) GSLV-MK II
   సి) GSLV-MK III డి) GSLV-MK IV
24. నాసా వారి పార్కర్ సోలార్ ప్రోబ్‌ను కిందివాటిలో దేని అధ్యయనానికి నిర్దేశించారు?
   ఎ) సూర్యుడి అంతర్ పొరల అధ్యయనానికి
   బి) సూర్యుడి బాహ్య వాతావరణం, పనితీరు అధ్యయనానికి
   సి) సౌరశక్తిని సంపూర్ణంగా ఉపయోగించుకునే సాధనాల అన్వేషణ కోసం
   డి) భూమిపై ఉన్న సహజ సౌరకణాలను గుర్తించడానికి
25. ఎర్త్ డే- 2017 నినాదం ఏమిటి?
   ఎ) ఎన్విరాన్‌మెంటల్ అండ్ క్లైమేట్ లిటరసీ
   బి) ఎర్త్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ డెవలప్‌మెంట్
   సి) ఎర్త్ అండ్ క్లైమేట్ చేంజ్
   డి) ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఎర్త్ ప్రొటెక్షన్
26. ఎర్త్ డేను ఏటా ఏ నెలలో నిర్వహిస్తారు?
   ఎ) మార్చి బి) ఏప్రిల్
   సి) మే డి) జూన్
27. ఇటీవల నర్మదా నది తీరంలో ఇసుక తవ్వకాలపై అవిచ్ఛిన్నంగా నిషేధం విధించిన రాష్ట్రం ఏది?
   ఎ) మధ్యప్రదేశ్ బి) గుజరాత్
   సి) మహారాష్ట్ర డి) ఉత్తర్‌ప్రదేశ్
28. 2017 ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవ ముఖ్య ఉద్దేశం ఏమిటి?
   ఎ) బయోడైవర్సిటీ అండ్ సస్టైనబుల్ వెల్త్
   బి) బయోడైవర్సిటీ అండ్ సస్టైనబుల్ టూరిజం
   సి) బయోడైవర్సిటీ అండ్ హ్యూమన్ హెల్త్
   డి) బయోడైవర్సిటీ అండ్ సస్టైనబుల్ ఇండిస్ట్రియలైజేషన్
29. ప్రపంచ తాబేళ్ల దినోత్సవం (World Turtle Day) ను ఎప్పుడు నిర్వహిస్తారు?
   ఎ) జూన్ 23 బి) మార్చి 23
   సి) ఫిబ్రవరి 23 డి) మే 23

జవాబులు

1–ఎ	7–డి	13–డి	19–బి	25–ఎ
2–సి	8–బి	14–సి	20–ఎ	26–బి
3–బి	9–ఎ	15–ఎ	21–ఎ	27–ఎ
4–ఎ	10–డి	16–బి	22–డి	28–బి
5–డి	11–బి	17–డి	23–సి	29–డి.
6–సి	12–సి	18–సి	24–బి	

ఉద్యోగాలు

టైపిస్టులు

హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ నాన్ అకడెమిక్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: అప్పర్ డివిజన్ క్లర్క్ (యూడీసీ) - 4.
అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో అయిదేళ్లపాటు పనిచేసిన అనుభవం ఉండాలి. టైప్‌రైటింగ్‌లో నిమిషానికి 25 పదాల వేగం అవసరం. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
★ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.

✪ ఎల్‌డీసీ/ టైపిస్ట్ - 17
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హతతోపాటు ఇంగ్లిష్‌లో నిమిషానికి 35 పదాల వేగం లేదా హిందీలో 30 పదాల వేగం ఉండాలి.
★ వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: **15 జులై**
★ వెబ్‌సైట్: **www.nird.org.in**